ప్రతి అక్షరం ప్రజాహితం

Title code: AP TEL16425.

# ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి
నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ
పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు
ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు,
మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక


ఎడిటర్: సి యం శ్రీనివాస్, పబ్లిషర్ : అనంతపురం శుక్రవారం 24-5-2024 సంపుటి :1 సంచిక :264 పేజీలు : 4 వెల : 5-00




## ఉత్తమ్‌పై ఆరోపణలు సత్యదూరం

వైట్‌పేపర్ లాంటి వ్యక్తిపై ఇంక్ చల్లడం సరికాదు

బీజేఎల్పీ నేత మహేశ్వర రెడ్డిపై జగ్గారెడ్డి విమర్శలు




## బగాళాఖాతంలో కొనసాగుతున్న అల్పపీడనం

- 25న తుఫానుగా మారే అవకాశాలు
- అండమాన్ దీవులకు విస్తరించిన నైరుతి
- వాతావరణ శాఖ వెల్లడి




## రాష్ట్ర వ్యాప్తంగా సజావుగా ధాన్యం కొనుగోళ్లు

- చిన్నచిన్న పొరపాట్లను పెద్దవిగా చూడరాదు
- 7,172 సెంటర్లలో 39.51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- పౌరసరఫరాల కమిషనర్ డీఎస్ చౌహాన్

## గుడివాడ ఎమ్మెల్యే నానికి అస్వస్థత

ప్రథమ చికిత్స అందించిన వైద్యులు

అమరావతి,మే23 ఆంధ్రప్రగతి: గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అస్వస్థతకు గురయ్యారు. గురువారం నాడు తన స్వగృహంలో నందివాడ మండల వైసీపీ నాయకులతో మాట్లాడుతూ సోఫాలోనే ఒక్కసారిగా కొడాలి కుప్పకూలిపోయారు. దీంతో అప్రమత్తమైన నేతలు, గన్‌మెన్లు సపర్యలు చేసి.. వైద్యులకు సమాచారం అందించారు. వెంటనే ఇంట్లో ఉన్న కార్యకర్తలు, నేతలను గన్‌మెన్లు బయటికి పంపించేశారు. ప్రథమ చికిత్స చేసిన అనంతరం కొడాలి నానికి.. వైద్యులు సెలైన్లు ఎక్కిస్తున్నారు. నాని.. అతిగా ఆలోచించడంతో ఆరోగ్య సమస్యలు తలెత్తాయని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని గన్‌మెన్లు, కుటుంబ సభ్యులకు వైద్యులు తెలిపారు.



## మాచర్ల ఘటనలో అధికారుల సస్పెన్షన్

- త్వరలోనే అరెస్ట్ చేస్తామని వెల్లడించిన ముకేశ్ కుమార్ మీనా

- సకాలంలో సమాచారం ఇవ్వనందుకు ఇసి చర్యలు
- పిన్నెల్లి అరెస్ట్‌కు రంగంలోకి 8 పోలీస్ బృందాలు
- టిడిపి నేతల పరామర్శలు సరికాదని వెల్లడి
- ఈనెల 25 నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలిస్తానన్న మీనా

మిగతా 2లో

అమరావతి,మే23 **ఆంధ్రప్రగతి:** మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎం ధ్వంసం చేసిన ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందుకు విధుల్లో ఉన్న పీవో, ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశాలిచ్చినట్టు సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. ఈ కేసులో నిందితుడిగా ఉన్న పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని అరెస్టు చేసేందుకు ఎస్పీ, డీఎస్పీలతో 8 పోలీసు బృందాలు పని చేస్తున్నాయన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్టు విషయంలో ఈసీ సీరియస్‌గా ఉందని, త్వరలోనే అరెస్టు చేసి తీరుతామని స్పష్టం చేశారు. మాచర్ల నియోజకవర్గంలో గాయపడిన కార్యకర్తల్ని పరామర్శించేందుకు తెదేపా నేతలు వెళ్లటం ఇప్పుడు మంచిది కాదని, ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి





వస్తున్నాయన్నారు. పరామర్శలకు ఈ సమయంలో వెళ్లొద్దని రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేశారు. బయటి నుంచి నేతలెవరూ పరామర్శకు వెళ్లకూడదు, ఎవరినీ ఆ గ్రామాలకు వెళ్లనీయొద్దని సూచనలు జారీ చేశాం. పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఈవీఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు ఈసీ నుంచి బయటకు వెళ్లలేదు. దర్యాప్తు సమయంలో ఎక్కడో.. ఎవరి చేతి నుంచో

## బాండ్ పేపర్లు రాసిచ్చి.. ఇంత దగానా

- వడ్లకు బోనస్ అడిగితే మొరుగుతున్నారంటారా
- జగిత్యాల జిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పరిశీలన
- రైతులు హైదరాబాద్‌కు వచ్చి ధర్నా చేస్తారని హెచ్చరిక
- కాంగ్రెస్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్యే హరీష్ రావు



జగిత్యాల,మే23 **ఆంధ్రప్రగతి:**

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట భారాస ఎమ్మెల్యే మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. ధాన్యం విక్రయం కోసం నెలరోజులుగా పడిగాపులు కాస్తున్నారని తెలిపారు. జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పర్యటించిన ఆయన.. పూడురులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. గత ప్రభుత్వం 67 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసింది. ప్రస్తుతం 37 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే కొన్నారు. రైతులంతా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యమం చేస్తామంటున్నారని పేర్కొన్నారు. వడ్లకు బోనస్ ఏమైందని అడిగితే.. వ్యవసాయ మంత్రి కొందరు మొరుగుతున్నారంటూ రైతులను కుక్కలతో పోలుస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు బాండ్ పేపర్‌పై రాసిచ్చి.. వడ్లకు బోనస్ ఇస్తామని ఇవాళ సన్నాలకు మాత్రమే ఇస్తామని ఇవాళ సన్నాయి నొక్కులు నొక్కుతున్నారని అన్నారు. ఆరోజు మీరు రాసిచ్చిన బాండ్ పేపర్‌పై సంతకాలు పెట్టారు కదా? మీరు

- మిగతా 2లో పేజీలో

## పదవి నుంచి సిఎస్ వెంటనే తప్పుకోవాలి

### కేంద్రం పర్యవేక్షణలో కౌంటింగ్ జరగాలి - టిడిపి నేత దేవినేని ఉమ డిమాండ్

అమరావతి,మే23 **ఆంధ్రప్రగతి:** రాష్ట్రంలో అధికారుల తీరుపై మాజీ మంత్రి, టీడీపీ నేత దేవినేని ఉమామహేశ్వరరావు తీవ్ర విమర్శలు చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యవహారంపై అధికారులు వ్యవహరించిన తీరుపై ఆయన మండిపడ్డారు. వైసీపీకి వంతపాడటమే జవహర్ రెడ్డి పనిగా మారిందని విమర్శించారు. ఇదే విషయమైన గురువారం నాడు మీడియాతో మాట్లాడారు దేవినేని ఉమ. 13వ తేదీన మధ్యాహ్నం స్వయంగా పిన్నెల్లి



రామకృష్ణారెడ్డి ఈవీఎంలు పగలగొట్టాడని ఆరోపించారు. వందశాతం పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్ జరిగిందని.. ఆ కారణంగానే పిన్నెల్లి వ్యవహారం బయటపడిందన్నారు.

అయితే, 15వ తేదీన వీఆర్వో పెట్టిన కేసులో పిన్నెల్లి పేరు లేదన్నారు. చీఫ్ సెక్రెటరీ జవహర్ రెడ్డి నాయకత్వంలో పోలింగ్ అధికారులను నియమించారని..

20వ తేదీన సిట్ పర్యవేక్షణలో జరిగిన విచారణ కోర్టులో వేసిన మెమోలో ఈ వాస్తవాలు అన్నీ బయటకొచ్చాయన్నారు. 10సెక్షన్లతో కేసు నమోదు చేసామని సీఈఓ చెబితే.

. ఇంకా సిగ్గు లేకుండా మంత్రి అంబటి, కాసు మహేష్ రెడ్డి వీటిని

- మిగతా 2లో పేజీలో

## బియ్యం టెండర్లలో అవకతవకలు నిజం

అనుయాయులకు కట్టబెట్టిందీ నిజం

అందుకే మంత్రి ఉత్తమ్ సమాధానం ఇవ్వడం లేదు

ఆధారాలతోనే మాట్లాడుతున్నానని మహేశ్వర్ రెడ్డి వెల్లడి



# గుండెపోటుతో ఉపాధి హామీ కూలి మృతి.



ఆంధ్ర ప్రగతి మహానంది, మే23:
మహానంది మండలం అబ్బీపురం గ్రామంలో ఉపాధి హామీ పనులు చేస్తున్న వ్యక్తి గురువారం గుండెపోటుతో మృతి చెందారు. సంపంగి రవిశేఖర్ (45)ఉపాధి హామీ పనులు నిర్వహిస్తుండగా, అస్వస్థకు గురై పడిపోయారు. వెంటనే అక్కడి సహచర కూలీలు, బంధువులు, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రాథమిక చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. అక్కడ కోలుకోలేక గుండెపోటుతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మహానంది ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఏపీవో మనోహర్ వెళ్లి మృతిని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ ఘటనను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, ప్రభుత్వం ద్వార తగు సహాయం వచ్చేలా చేస్తామని తెలిపారు.

## మహానందిలో ఇన్కమ్ టాక్స్ కమిషనర్ పూజలు.



ఆంధ్ర ప్రగతి మహానంది, మే23:
మహానంది పుణ్యక్షేత్రంలో తిరుపతి ఇన్కమ్ టాక్స్ కమిషనర్ దుర్గేష్ సమ్రూత్ గురువారం పూజలు నిర్వహించారు. విరికి ఆలయ ఈవో కాపు చంద్రశేఖర్ రెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరి దేవి సహిత మహానందీశ్వర స్వామి అమ్మవార్లకు, అభిషేకం, కుంకుమార్చన పూజలు నిర్వహించుకున్నారు. పూజల అనంతరం ఈవో స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి, స్వామివారి జ్ఞాపికను అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనాలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఓట్ల లెక్కింపుకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేస్తున్నాం.

**జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల, మే 23:సాధారణ ఎన్నికలు – 2024లో భాగంగా కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా సిద్ధం చేస్తున్నామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం ఆయన ఛాంబర్ లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పై మీడియా వాయిస్ ద్వారా వివరాలు వెల్లడించారు.
ఈ సందర్భంగా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా. కె. శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిబంధనల ప్రకారం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పక్కగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ను ఆర్జీఎం, శాంతిరాం ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూముల్లోని ఈవియంలకు మూడు అంచెల భద్రత కల్పించామన్నారు. స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచిన ఈవీఎంలను వెబ్ కాస్టింగ్ ద్వారా కనెక్ట్ చేయబడిన కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి ప్రతిరోజు పర్యవేక్షిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. కౌంటింగ్ కేంద్రాలలో బ్యారీ కేడింగ్, ఐరన్ మెస్ ఏర్పాటు తదితర పనులు జరుగుతున్నాయన్నారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు/ఎలక్షన్ ఏజెంట్ పాసుల జారీ నిమిత్తం ఈనెల 27వ తేదీలోగా వివరాలు ఇవ్వాలని సంబంధిత రాజకీయ పార్టీలకు తెలిపామన్నారు.
కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూముల వద్ద సిఏపిఎఫ్, ఎస్ఏపి, సివిల్ బలగాలను ఏర్పాటు చేశామని, అన్ని కౌంటింగ్ కేంద్రాలలో, స్ట్రాంగ్ రూముల వద్ద సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ మరియు కౌంటింగ్ కోసం అడిషినల్ ఏఆర్ఓలు, కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లను నియమించడం జరిగిందని, కౌంటింగ్ అధికారులకు మొదటి ర్యాండమైజేషన్ పూర్తి చేసి మూడు రోజుల్లో శిక్షణా తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు. జిల్లాలో కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని విధాల సన్నద్ధంగా ఉంటూ పకడ్బందీ ఏర్పాట్లు చేపడుతున్నామని... ఇందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు, మీడియా సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. జూన్ 1వ తేదీ నుండి 10వ తేదీ వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని నలుగురుకు మించి వ్యక్తులు ఎవరు గుమికూడి ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎలాంటి ర్యాలీలు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. బాణసంచా సామాగ్రి విక్రయాలను కూడ నిషేధించామని కలెక్టర్ వెల్లడించారు.

# భారతదేశానికి బుద్ధయిజం, అంబేద్కర్ఇజం అవసరం.

**-కొమ్ము పాలెం శ్రీనివాస్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23: రాజ్యాన్ని వదులుకున్న గౌతమ బుద్ధుడు ,రాజ్యాన్ని పరిపాలించిన అశోకుడు ,రాజ్యాంగ పితైన డాక్టర్. బాబాసాహెబ్ అంబేద్కర్ ,మార్గాలే ప్రజలకు శిరోధాలు అని దళిత సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కొమ్ముపాలెం శ్రీనివాస్ అన్నారు.
నంద్యాల జిల్లా, కోయిలకుంట్ల పట్టణంలో, దబుద్ధి సొసైటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, 2568వ బుద్ధ జయంతి వేడుకలు ,నంద్యాల జిల్లా రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నందు నిర్వహించారు. ఈ కార్యక్రమం ముఖ్య అతిధులుగా వక్తలుగా ,కొమ్ము పాలెం శ్రీనివాస్ ,ఏపీడిఎస్ .రాష్ట్ర అధ్యక్షులు మరియు ధర్మం ఎం. కరీంభాష, పౌర హక్కుల సంఘం .కామని వేణుగోపాల్ రెడ్డి, ఎమ్మార్పీస్ ఓబులేసు, రాయలసీమ కళావేదిక నంద్యాల జిల్లా కార్యదర్శి సుబ్బయ్య, బీసీ సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బారాయుడు.. నిర్వహణ కమిటీ ఉపాసకులు ,శ్రీరెడ్డిపల్లి ఓబయ్య నంద్యాల జిల్లా అధ్యక్షులు. న్యాయవాది నరసింహులు మరికొందరు పాల్గొన్నారు. ఓబయ్య బుద్ధ ధర్మాన్ని బోధించిన ఆయన పంచాయశీలాన్ని తెలియజేసిన తర్వాత, కొమ్ముపాలెం శ్రీనివాస్ మాట్లాడుతూ, వైశాఖ పౌర్ణమి బుద్ధం చాలా ప్రాధాన్యత కలిగిన రోజు ,బుద్ధుడు జన్మించిన రోజు, జ్ఞానోదయం పొందిన రోజు, పరినిర్వహణ చెందినరోజు, ఈ మూడు చరిత్ర సంఘటన జరిగినది ,వైశాఖ పౌర్ణమి రోజే, బుద్ధంశరణం గచ్చామి !ధర్మం శరణం గచ్చామి!! సంఘం శరణం గచ్చామి!! పారమిత్ర అనగా అత్యున్నత స్థితి లేదా దశా అని అర్థం. పౌర్ణమి అనే పాలీ భాషలోని పదానికి కొలత ,కొలమానం అని అర్థం. పౌర్ణమిత అనగా మహద్గుణం, ఒక మనిషి యొక్క మననీయ లక్షణాలను కొలవడానికి ఆ మనిషి చేసిన కుశల కర్మలను, బట్టి ఆ మనిషిలోని మానవత్వాన్ని సౌశీలత్వాన్ని అంచనా వెయ్యడానికి బౌద్ధ ధర్మం లో దశపారమితాలను తీసుకుంటారు. శీలం, దానం, ఉపేక్ష ,నేకాటమ, వీర్య ,క్షేమం ,సత్యం, అధిష్టానం, కరుణ, మైత్రి ,.ఈ పదింటిని ఆచరించడం ద్వారా శీల మార్గం ఏర్పడుతుంది అని తెలుస్తుంది. బుద్ధుడు ఒక భౌతిక వాది, మానవతావాది ,సమతవాది, ఆయన సమాజంలోని హెచ్చుతగ్గులకు, ఆధిపత్యా లకు, వివక్షతలకు వ్యతిరేకంగా తనదైన పద్ధతిలో పనిచేశాడు. సనాతన ధర్మం పేరుతో జరుగుతున్న ఆచారాలు, సాంప్రదాయాలు, కట్టుబాట్లను వ్యతిరేకంగా ప్రజల్ని చైతన్యం చేశాడు, స్త్రీ పురుష సమానత్వాన్ని సమాన భాగస్వామ్యాన్ని, కోరుకున్నాడు .కుల, మత తేడాలు లేకుండా ప్రజలందరినీ ప్రేమించాడు. యుద్ధాలను, రక్తపాతాన్ని వ్యతిరేకించాడు. ఒక దేశాన్ని మరొక దేశం, ఒక ప్రాంతాన్ని మరొక ప్రాంతం ఒకరి ఆస్తిని మరొక్కరు కబళించడానికి దురాక్రమణ చేయడాన్ని వ్యతిరేకించాడు. అందుకోసం రాజ్యాన్ని, రాజరికాన్ని విలాస్వంతమైన జీవితాన్ని వదులుకున్నాడు. రోహిణి నది జలాల వివాదం ,ఆస్తులు, అధికారం కోసం యుద్ధాలు, మనువాద అధిపత్యా భావాజాలం, జ్ఞానం కోసం ధ్యానం తదితర కారణాలు, దుఃఖం ,స్వార్థం, హింస నివారణ మార్గాల కోసం 29వ ఏటా ఇల్లు వదిలి వెళ్లిపోయాడు. ఏడు సంవత్సరాల అనేకమంది ఋషులు, మనుషుల వద్ద తపస్సు చేశారు.ఎన్నో విషయాలపై ఎంతో మందితో చర్చలు చేశారు. కఠోరమైన తపస్సు ద్వారా చిక్కి శెల్యమైపోయాడు. జీవితాన్ని స్వయంగా అనుభవించాడు. ప్రజలతో నిత్య సంబంధాలు కలిగి ఉన్నాడు .నిజజీవితంలో జరుగుతున్న విషయాలన్నిటిని సొంత అనుభవం నుండి చర్చించాడు, ఆలోచించాడు, సిద్ధార్థుడు తన అనుభవం నుండి పంచశీల, అస్టాఘమార్గం, దశపారమిత్రులను ప్రకటించాడు. దేవుడు లేడని ,తాను దేవుడని కానని చెప్పాడు. "తల్లిదండ్రులు చెప్పారని, గురువులు చెప్పారని, పెద్దలు చెప్పారని ,దేవుడు చెప్పాడని ,ఎవరు ఏమి చెప్పినా నమ్మవద్దన్నారు" చివరికి బుద్ధుడు చెప్పిన కూడా నమ్మవద్దని చెప్పాడు. ఏదైనా స్వత ఆచరణ, ఆలోచన అనుభవం నుండి తెలుసుకొని నమ్మమని చెప్పారు. ఆనాడు బుద్ధుడు ఆలోచన ఒక గొప్ప విప్లవం ,ఆనాటి సమాజంలో అది తిరుగుబాటు ,బుద్ధుడు మన దేశ తొలి సామాజిక విప్లవకారుడు, కులము పట్ల, మహిళల ఉద్ధరణ పట్ల ఆయన ఆలోచనలు ఆనాటికి చాలా విప్లవాత్మకమైనవి .బుద్ధుడి ఆలోచనలకు మార్క్స్ ఆలోచనలకు సమీపాత్యాల ఉంటాయి ,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బుద్ధుని తన గురువుగా భావించాడు, కనుక బుద్ధుని ఆలోచనలే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనలు, బుద్ధిజం విఫలం అవ్వటానికి కారణం ఏమిటి ?దాన్ని ఎలా పునర్దించాలి అని అంబేద్కర్ తీవ్రంగా ఆలోచించాడు ,అందుకోసం ఆయన 1956 అక్టోబర్ 14 తేదీ అశోక విజయదశమి రోజున ఆరు లక్షల మంది అనుచరులతో నాగపూర్ లో బౌద్ధాన్ని స్వీకరించాడు. కుల,మత ,దోపిడీ రహిత బహుజన శ్రామిక రాజ్యం కోసం పాటుబడిన బుద్ధిజం, అంబేద్కర్ ఇజం ,ఈ భారతదేశానికి ఇప్పుడు అవసరమని కొమ్ముపాలెం తెలియజేశారు.

# పోలీస్ కవాతు నిర్వహించిన ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ,మరియు తాలూకా ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు స్థానిక పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో సంజీవనగర్ ,రోజాకుంట , శ్రీరామ్ నగర్ మొదలగు ప్రాంతాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ గురించి,ఎన్నిక్ల కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎవ్వరూ అనవసరంగా కౌంటింగ్ పరిసర ప్రాంతాలలోనికి వెళ్లరాదని, నంద్యాల పట్టణంలో ఎటువంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని,రౌడీ షీటర్లు నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని,ఎన్నికలలో గెలిచినవారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు ,క్రాకర్స్ కాల్చడానికి అనుమతి లేదని,ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నంద్యాల టూ టౌన్ మరియు తాలూకా ఇన్స్పెక్టర్లు రాజారెడ్డి దస్తగిరి బాబు తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ నవీన్, ధనమ్మ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అన్నమయ్య జయంతి ఉత్సవాలు.



ఆంధ్ర ప్రగతి మహానంది, మే23:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నమాచార్యులు 616 వ జయంతి ఉత్సవాలు భజన బృందాల నంద్యాల జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయ శంకర స్వామీజీ ఆశీస్సులతో ముందుగా అన్నమయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి, వారి రాసిన సంకీర్తనలు పాడుతూ భజన చేసి భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన బృందాల జిల్లా సమన్వయ కమిటీ కార్యదర్శి టి రామచంద్రుడు మాట్లాడుతూ 616 సంవత్సరాల క్రితం కడప జిల్లా, రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో జన్మించిన అన్నమయ్య వారు బాల్య దశ నుండే పాటలు పాడే కళాకారుడు. విద్య పట్ల ఆసక్తి కనబరచని, అన్నమయ్య వారు శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల ఆకర్షితుడై , తన పద కవితలను పాటలను సందర్భానుకూలంగా రాస్తు ,పాడుతూ ప్రజలందరి మన్ననలు పొందారు. క్రమేపీ తన జీవితాన్ని తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి కి అంకితం చేసి వెంకటేశ్వర స్వామి వారి లీలలను పద కవిత్వం, పాటలు, జానపదాలు, సంకీర్తనలు, భజనలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో టంగుటూరి ఆస్థానంను పరిపాలిస్తున్న సర్వ నరసింహరాయలు వారు తమ స్వీయ చరిత్ర ను వ్రాసి, పాడమని అడగగా అందుకు నిరాకరించిన అన్నమయ్యను చెరసాలలో బంధించారు. అయినా ఏ మాత్రం జింకకుండా తనలోని కళా చైతన్యం పరిజ్ఞానం వ్యక్తిగత అభివృద్ధి కోసం వాడుకోనని కేవలం వెంకటేశ్వర స్వామి వారి అభివృద్ధి కోసమే , సమాజాభివృద్ధవాడుతానని చెప్పడ న్నారు. సమాజంలో మనుషులంతా ఒకటే నని కుల మత, వర్గ తేడాలు లేవని చాటిన కళాకారుడు అన్నమయ్య.. సుమారు 38 వేల సంకీర్తనలు వ్రాసిన, మధ్య కవితలు, భజనలు, జానపదాలు వ్రాయడమే కాకుండా, లయబద్ధంగాపాడిన మొదటి వాగ్గేయకారుడు, పద కవిత పితామహుడు అను బిరుదు కలిగిన గొప్ప కళాకారుడు అన్నమయ్య. ఆయన స్ఫూర్తితో నేటి సమాజంలో ఉన్న ప్రజలందరూ సమాజ అభివృద్ధి కోసం పాటుపడే విధంగా చైతన్యం కలిగించుటకు కళ లను,కళాకారులను, ప్రోత్సహించాలని, ప్రతి గ్రామంలో దేవాలయం వద్ద నిత్యం భజనలు జరిగే విధంగా ప్రోత్సహించాలని, మన జిల్లాలోని సుప్రసిద్ధ క్షేత్రమైన మహానందిలో అన్నమయ్య కళాక్షేత్రం ఏర్పాటుచేసి కళాభివృద్ధికి పాలకులు ప్రోత్సాహం కలిగించే విధంగా తామందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనగరం వెంకటసుబ్బయ్య, జానపద భజన బృంద కళాకారులు వెంకటసుబ్బమ్మ, వెంకటగిరి మద్దిలేటి, వెంకటేశ్వర్లు, టైలర్ మద్దిలేటి, వెంకటసుబ్బయ్య, గ్రామ పెద్దలు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారాన్ని నేర్పిం చాలి.

**-మహానంది ఆలయ అధికారి కాపు చంద్రశేఖర్ రెడ్డి.**




ఆంధ్ర ప్రగతి మహానంది మే 23:
శ్రీ రామకృష్ణ పిజి కళాశాల నందు విద్యా భారతి ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ఆచార్య ప్రశిక్షణ 2024 శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 174 సరస్వతీ విద్యాపీఠం నుండి 32 మంది ఆచార్య మాతాజీలు శిక్షణ పొందుతున్నారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశాన్ని మహానంది ఆలయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి డాక్టర్ రామకృష్ణారెడ్డి చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులతో చదువుతోపాటు సంస్కారాన్ని అందించేది సరస్వతి విద్యాపీఠాలని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో తల్లిదండ్రులకు బంధువులకు పలకరించే స్థితిలో లేరని పాఠశాల ద్వారా విద్యార్థుల్లో హిందూ ధర్మాన్ని భారతీయ సంస్కృతిని వ్యాపించేందుకు విద్యా భారతి ఎనలేని కృషి చేస్తున్న కొనియాడారు. మహానందిలో చెంచులు వారి పిల్లల కోసం విద్యా భారతి ఒక పాఠశాల ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడంలో విద్యా భారతి శ్రీ సరస్వతీ శిశు మందిరాల ద్వారా దేశవ్యాప్తంగా చేసిన కృషి కొరియాడారు. కార్యక్రమంలో విద్యా భారతి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో పనిచేసిన మున్సిపల్ కార్మికులకు ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలి



ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23: మే 13వ తేదీ జరిగిన ఎన్నికల సందర్భంగా మునిసిపల్ అవుట్సోర్సింగ్ ,వాటర్ వర్క్స్ (120 మంది కి పైగా)కార్మికులందరూ ఎలక్షన్ అధికారులకు ,ఓటు వేయడానికి వచ్చే ప్రజలకు మంచినీటి సరఫరా చేసినందుకు గాను ప్రత్యేక అలవెన్సులు ఇవ్వాలని కోరుతూ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి జేసి రాహుల్ కుమార్ రెడ్డి కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు లక్ష్మణ్ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు కృష్ణయ్య, భాస్కరాచారి లు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మే 13వ తేదీ జరిగిన ఎన్నికల సందర్భంగా మునిసిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులతో ఎన్నికల పని చేయించారు. ఎన్నికలకు ముందు రోజు బస్సులలో వచ్చిన బాక్సులను దిగుమతి చేయడం, ఎన్నికల కేంద్రాలకు చేర్చడం, ఎన్నికలు పూర్తయిన తర్వాత వాటిని బస్సులకు ఎక్కించడం అర్ధరాత్రి వరకు పని చేయించారు కానీ ఈ సేవలకు గాను ఇతర అధికారులకు చెల్లించిన విదంగా ప్రత్యేక అలవెన్సులు ఏమీ వీరికి చెల్లించలేదు కార్మికులు అందరిలోనూ తీవ్ర అసంతృప్తి నెలకొని ఉంది. కనుక వెంటనే తమరు స్పందించి ఎన్నికల కోసం విదులు నిర్వహించిన మున్సిపల్ అవుట్సోర్సింగ్ కార్మికులు కూడా ప్రత్యేక అలవెన్సులు చెల్లించేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలి

**- డిపిఓ మంజులా వాణి.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల/రుద్రవరం మే 23:మండల పరిధిలోని గ్రామాలలో ప్రజల ఆరోగ్యం పై దృష్టి సారించాలని డిపిఓ మంజులా వాణి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రామచంద్ర అధ్యక్షతన డిపిఓ మంజులా వాణి, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఇంజనీర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో ప్రజల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు వహిస్తూ, సురక్షిత మంచినీటి సరఫరాను అందజేయాలన్నారు. అలాగే హఠాత్తుగా కురుస్తున్న వర్షాల కారణంగా పరిసరాలలో మురికి నీరు, చెత్తాచెదారం వంటివి నిలువ లేకుండా చేసి పరిసరాల వెంబడి బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిసరాలను పరిశుభ్రముగా ఉంచాలని ఆమె సూచించారు. అలాగే ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తూ సచివాలయ, ఆరోగ్య కేంద్రం సిబ్బంది వారి వారి ప్రభుత్వ కార్యాలయాలలో ఖచ్చితంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించకపోతే అటువంటి వారిపై కఠినమైన చర్యలు తప్పవని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి శ్రీనివాస శర్మ, ఆర్డబ్ల్యూఎస్ ప్రమోద్, ఈవో సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఇంజనీర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, తదితర సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# స్పెషల్ పార్టీ సిబ్బందితో "మాబ్ ఆపరేషన్ డ్రిల్" .

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:
నంద్యాల జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ జూన్ 04 న జరుగనున్న నేపథ్యంలో పోలీసు సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్మడ్ రిజర్వు ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి స్పెషల్ పార్టీ పోలీస్ సిబ్బందితో నేడు జిల్లా పోలీసు కార్యాలయం ఎదురుగా ఉన్న గ్రౌండ్ నందు "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్ నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరిమూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగింది. ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని పోలీసులు హెచ్చరించారు.జిల్లాలో ఏదైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, హింసాత్మక చర్యలకు పాల్పడినా, ఎవరైనా అల్లర్లు చేస్తున్న సమయాల్లో ఎలా స్పందించాలి, జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే సంబందిత అదికారుల అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్



డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ,ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి ఫైరింగ్ చేయుట వంటివి డెమో ద్వారా ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి జె.వి సంతోష్ , ఇన్స్పెక్టర్లు రవీంద్ర ,వెంకటేశ్వరరావు,ఆర్మ్డ్ రిజర్వ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, ఆర్ఎస్ఐ హర్షవర్ధన్ రెడ్డి, స్పెషల్ పార్టీ ఇంచార్జ రాజశేఖర్ ,స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్థికత్వానికి జీవం పోసిన అన్నమయ్య అందరికీ ఆరాధ్యుడు.

## -అంబరాన్నంటిన అన్నమయ్య జయంతి వేడుకలు


ఆంధ్ర ప్రగతి కర్నూలు మే 23:
తొలి తెలుగు వాగ్గేయకారుడు, పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యుల 616వ జయంతి వేడుకలు కర్నూలు శివారులోని శ్రీ గోదాగోకులం నందు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త మాట్లాడుతూ అన్నమయ్య కారణ జన్ముడని, 32వేల సంకీర్తనలతో భగవంతుని గుణగణాలను కీర్తించి, శాశ్వతమైన బ్రహ్మపదాన్ని చేరుటకు ఈ నాటి సమాజానికి గొప్ప మార్గదర్శి అయ్యారని, సమాజంలో భగవంతుడు ఉన్నాడని నిరూపించిన పరమ తాత్వికుడని, ఆయన కీర్తనలు అజరామరమని కొనియాడారు. ఈ వేడుకలలో భాగంగా తిరుమల తిరుపతి దేవస్థానములు అన్నమాచార్య ప్రాజెక్టు కర్నూలు జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో అత్యంత మనోహరంగా, శ్రవణ పేయంగా అన్నమాచార్య సంకీర్తనలు గానం, అన్నమాచార్యుల జీవిత చరిత్ర హరికథా గానం, బృందగానం చేశారు. శ్రీ వేంకటేశ్వర సంగీత నృత్యాలయం విద్యార్థులచే మల్లీశ్వ రి, దేవిశ్రీ ఆధ్వర్యంలో అన్నమ య్య కీర్తనలకు నృత్య నీరాజనం పేరుతో నాట్యవిన్యాసాలను ప్రదర్శించారు. కార్యక్ర మంలో



భాగంగా ముందుగా అన్నమయ్యకు అర్చన,పూజ, తిరుమాడ వీధులలో నఖరసం కీర్తన మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గోదా పరివారం సభ్యులు పాలాది సుబ్రహ్మణ్యం, పెరుమళ్ళ బాల సుధాకర్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, ఇటిక్యాల పుల్లయ్య, చిత్రాల వీరయ్య, భీమిశెట్టి ప్రకాశ్, తలుపుల శ్రీనాథ్, వేముల రవిప్రకాష్, అర్చకులు కిరణ్ భట్టర్, శేషాచార్యులు, లక్ష్మీనారాయణా చార్యులు, మహేషా చార్యులు, కస్తూరి శేషయ్యతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కర్నూలు పట్టణానికి చెందిన సంగీత అధ్యాపకులు సి.సరస్వతమ్మతో పాటు, కళాకారులందరినీ గోదాగోకులం బృందం ఘన సన్మానం చేశారు.

# పోలీస్ కవాతు నిర్వహించిన ఇన్స్పెక్టర్ రాజా రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల మే 23:
నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఆదేశాలమేరకు నంద్యాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇన్స్పెక్టర్ రాజారెడ్డి ,మరియు తాలూకా ఇన్స్పెక్టర్ దస్తగిరి బాబు స్థానిక పోలీస్ అధికారులు మరియు సిబ్బందితో సంజీవనగర్ ,రోజాకుంట , శ్రీరామ్ నగర్ మొదలగు ప్రాంతాల్లో పోలీస్ కవాతు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్నికల కౌంటింగ్ గురించి,ఎన్నిక్ల కేంద్రాలవద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని ఎవ్వరూ అనవసరంగా కౌంటింగ్ పరిసర ప్రాంతాలలోనికి వెళ్లరాదని, నంద్యాల పట్టణంలో ఎటువంటి అల్లర్లు జరుగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రజలందరూ వివాదాలకు



దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని జిల్లా మొత్తం 30 పోలీస్ యాక్ట్ అమలులో ఉందని,రౌడీ షీటర్లు నేరచరిత్ర కలిగిన వ్యక్తులపై నిఘా ఉంచడం జరిగిందని అందరూ వివాదాలకు దూరంగా ఉండాలని, శాంతియుతంగా మెలగాలని,ఎన్నికలలో గెలిచినవారు ఎలాంటి విజయోత్సవ ర్యాలీలకు ,క్రాకర్స్ కాల్చడానికి అనుమతి లేదని,ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్ర మంలో నంద్యాల టూ టౌన్ మరియు తాలూకా ఇన్స్పెక్టర్లు రాజారెడ్డి దస్తగిరి బాబు తో పాటు సబ్ ఇన్స్పెక్టర్ నవీన్, ధనమ్మ స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అన్నమయ్య జయంతి ఉత్సవాలు.

ఆంధ్ర ప్రగతి మహానంది, మే23:
మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో వెంకటేశ్వర స్వామి దేవాలయం వద్ద అన్నమాచార్యులు 616 వ జయంతి ఉత్సవాలు భజన బృందాల నంద్యాల జిల్లా సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతి అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ విజయ శంకర స్వామీజీ ఆశీస్సులతో ముందుగా అన్నమయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి, వారి రాసిన సంకీర్తనలు పాడుతూ భజన చేసి భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా భజన బృందాల జిల్లా సమన్వయ కమిటీ కార్యదర్శి టి రామచంద్రుడు మాట్లాడుతూ 616 సంవత్సరాల క్రితం కడప జిల్లా, రాజంపేట మండలం తాళ్లపాక గ్రామంలో జన్మించిన అన్నమయ్య వారు బాల్య దశ నుండే పాటలు పాడే కళాకారుడు. విద్య పట్ల ఆసక్తి కనబరచని, అన్నమయ్య వారు శ్రీ వెంకటేశ్వర స్వామి పట్ల ఆకర్షితుడై , తన పద కవితలను పాటలను సందర్భానుకూలంగా రాస్తు ,పాడుతూ ప్రజలందరి మన్ననలు పొందారు. క్రమేపీ తన జీవితాన్ని తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి కి అంకితం చేసి వెంకటేశ్వర స్వామి వారి లీలలను పద కవిత్వం, పాటలు,



జానపదాలు, సంకీర్తనలు, భజనలు చేస్తూ ప్రచారం నిర్వహించారు. ఆ సమయంలో టంగుటూరి ఆస్థానంను పరిపాలిస్తున్న సర్వ నరసింహరాయలు వారు తమ స్వీయ చరిత్రను వ్రాసి, పాడమని అడగగా అందుకు నిరాకరించిన అన్నమయ్యను చెరసాలలో బంధించారు. అయినా ఏ మాత్రం జింకకుండా తనలోని కళా చైతన్యం పరిజ్ఞానం వ్యక్తిగత అభివృద్ధి కోసం వాడుకోనని కేవలం వెంకటేశ్వర స్వామి వారి అభివృద్ధి కోసమే , సమాజాభివృద్ధ్వాడు తానని చెప్పడ న్నారు. సమాజంలో మనుషుల ంతా ఒకటే నని కుల మత, వర్గ తేడాలు లేవని చాటిన కళాకారుడు అన్నమ య్య.. సుమారు 38 వేల సంకీర్తనలు వ్రాసిన, మధ్య కవితలు, భజనలు, జానపదాలు వ్రాయడమే కాకుండా, లయబద్ధంగాపాడిన మొదటి వాగ్గేయకారుడు, పద కవిత పితామహుడు అను బిరుదు కలిగిన గొప్ప కళాకారుడు అన్నమయ్య. ఆయన స్ఫూర్తితో నేటి సమాజంలో ఉన్న ప్రజలందరూ సమాజ అభివృద్ధి కోసం పాటుపడే విధంగా చైతన్యం కలిగించుటకు కళలను,కళాకారులను, ప్రోత్సహించాలని, ప్రతి గ్రామంలో దేవాలయం వద్ద నిత్యం భజనలు జరిగే విధంగా ప్రోత్సహించాలని, మన జిల్లాలోని సుప్రసిద్ధ క్షేత్రమైన మహానందిలో అన్నమయ్య కళాక్షేత్రం ఏర్పాటుచేసి కళాభివృద్ధికి పాలకులు ప్రోత్సాహం కలిగించే విధంగా తామందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనగరం వెంకటసుబ్బయ్య, జానపద భజన బృంద కళాకారులు వెంకటసుబ్బమ్మ, వెంకటగిరి మద్దిలేటి, వెంకటేశ్వర్లు, టైలర్ మద్దిలేటి, వెంకటసుబ్బయ్య, గ్రామ పెద్దలు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.